సూర్య
www.suryaa.com
బుధవారం 23 ఏప్రిల్ 2025

## ప్రతి రైతుకు భూభారతి నూతన ఆర్. ఓ.ఆర్. చట్టాన్ని వివరించాలి

**- ఈ నెల 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలి- భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం అమలులో భాగంగా నాలుగు మండలాలను ఎంపిక - రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

ఇతర జిల్లాలలో భూభారతి నూతన ఆర్ఆర్ చట్టం లోని అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను వివరించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన జాబితాను గెజిటెడ్ అధికారులతో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాలని, జాబితాలో అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని సూచించారు..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఆర్ చట్టం లోని హక్కులు, బంతాలపై




జిల్లాలోని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించి, ఆ ప్రకారంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు చట్టంలోని అంశాలు, హక్కులు వివరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల 30వ తేదీలోగా అవగాహన సదస్సుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో పైలెట్ గ్రామాలలో ఎంపికైన బందిరమ్మ ఇంద్ర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అర్హులైన లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మిగతా గ్రామాలలో అర్హులైన వారి జాబితా రూపకల్పనకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, హౌసింగ్ పి.డి. బన్సీలాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

మెనూ ప్రకారం భోజనం అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుని శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని, సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం



అవసరమని అన్నారు. కడ్తాల్ గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆయన, పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అర్హులకూ చేరేలా చూడాలని రేషన్ డీలర్లకు సూచించారు. పంపిణీ చేసే బియ్యంలో పోషక విలువలు ఉన్నాయని చెప్పారు. అనంతరం బియ్యం నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కమిషన్ సభ్యులు వి.ఆనంద్, ఆర్.శారద, ఎం.భారతి, బి.జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఈఓ పి.రామారావు, డిఎంహెచ్వో రాజేందర్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీట్ ఆఫీసర్ ను కొట్టిన కేసులో నిందితులు విడుదల, అరెస్టు

**జన్నారం, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం అటవీ డివిజన్ ఇందన్‌పల్లి రేంజ్ బర్తన్‌పేట బీట్ ఆఫీసర్ రుబీనా,ఆమె భర్తపై అకారణంగా బూతులు తిడుతూ దాడి చేసి కొట్టిన కేసులో మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్, ఆయన తమ్ముడు ఎజాజ్‌లను ఈ నెల 17న అరెస్టు చేసి లక్షెట్టిపేట జైలుకు పంపిన విషయం అందరికీ తెలిసిందే. వారికి అప్పట్లో లక్షెట్టిపేట మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్‌ను విధించారు. ఆ ఇద్దరు నిందితులు మంగళవారం జైలు నుంచి బయటకు రాగానే ఇందన్‌పల్లి అటవీ అధికారులు వెంటనే పిటి వారెంట్‌తో అరెస్టు చేశారు.వెనువెంటనే మళ్లీ లక్షెట్టిపేట కోర్టులో ఆ ఇద్దరిని హాజరు పరచగా అటవీ అధికారులు నమోదు చేసిన కేసులో 14 రోజుల రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ వారిని మళ్లీ జైలుకు పంపించడం జరిగిందని ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. వీరి అరెస్టు పట్ల జన్నారం మండలంలో సర్వత్రా చర్చ జరుగుతుంది.




---

### భూ భారతి చట్టం ద్వారా ప్రజల

## భూ సమస్యల పరిష్కారానికి కృషి

**- ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి....**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన జాబితాలో ఎవరైనా




అనర్హులు ఉంటే, తక్షణమే తొలగించాలని తెలిపారు. బేస్మెంట్ దశ పూర్తిచేసిన లబ్ధిదారులకు మొదటి విడత కింద లక్ష రూపాయలు ఇప్పటికే విడుదల చేసినట్టు తెలిపారు. సామాగ్రి ధరలు కృత్రిమంగా పెరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్టణాల్లో జీ౦3 మోడల్ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను తాత్కాలికంగా నియమించి శిక్షణనందిస్తున్నట్టు వెల్లడించారు. భూ భారతి చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో వర్క్‌షాపులు నిర్వహించాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ రాయితీ గడువు మరలా పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహనా సదస్సుల వివరాలు, మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని మంత్రి, సీఎస్‌కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో సత్తా

**గుడిహత్నూర్ ఏప్రిల్ 22 మేజర్ సూర్య న్యూస్ :**

ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో గుడిహత్నూర్ కేంద్రంలోని మోడల్ స్కూల్ & కళాశాల విద్యార్థుల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 81% శాతం, సెకండ్ ఇయర్ లో 90 % శాతం ఉతీర్ణత సాధించారు ఇందులో సెకండ్ ఇయర్ లో ఎం. వైశాలి బైపీసీ లో 1000/967, బి.హంసప్రియ ఎంపీసీలో 1000/947, కే. రేఖ ఎం.ఈ.సి లో 1000/891, ఏ లక్ష్మి ప్రసన్న సీఈసీ లో 1000/858, కళాశాల టాపర్ గా నిలిచారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆరె శ్రీనివాస్, కళాశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించినారు.




---

### భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని

## రైతులందరికీ తెలియజేయాలి

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణపేట, ఖమ్మం, ములుగు జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున నాలుగు మండలాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలు



కొరకు గుర్తించడం జరిగిందని, ఆయా మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అంశాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందులో పరిష్కరించడానికి వీలు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇతర జిల్లాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లోని అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టం హక్కులు, అంశాలను వివరించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన జాబితాను గెజిటెడ్ అధికారులతో మరొక్కసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, జాబితాలో అనర్హుల వివరాలు ఉండకూడదని తెలిపారు.

జిల్లాలోని సిర్పూర్ - యు మండల తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరు కాగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లోని హక్కులు, అంశాలపై ఇప్పటి వరకు జిల్లాలోని 6 మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ వరకు మిగతా 9 మండలాలలో అవగాహన సదస్సులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పైలెట్ గ్రామాలలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిగతా గ్రామాలలో అర్హులైన వారి జాబితా రూపొందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే క్రమంలో ప్రతిక్షణం అప్రమత్తత తో ఉండాలి- ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి...**



సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనం నందు డాష్ కెమెరా లు ఏర్పాటు చేయడం, వాటిని సరైన విధంగా పద్ధతిలో ఉంచుకోవాలని తెలిపారు. డాష్ కెమెరాలు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎంతగానో ఉపయోగపడతాయని, హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి సమానమైన పనిని కల్పిస్తూ ఉండాలని, ఎవరిపై పక్షపాతం చూపించకుండా ఉండాలని అధికారులకు సూచించారు. వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని అనవసరంగా రోడ్లపై, ఇతర ఇతర ప్రదేశాలలో పార్కింగ్ చేయకుండా చూడాలని, పోలీస్ స్టేషన్లో ఉండే ఒక వాహనానికి ఇద్దరు డ్రైవర్ల చొప్పున కేటాయించడం జరిగిందని, వాహనం డ్రైవర్ల అందరికీ దాదాపుగా సమాన పనిని కల్పించాలని అధికారులను సూచించారు. వాహన నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు నగదు రివార్డులను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వాహన నిర్వహణపై, పరిశుభ్రతపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 వాహనాలను సైతం పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎం టి ఓ టి మురళి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూభారతి చట్టంతో భూ వివాదాలకు

# శాశ్వత పరిష్కారం

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**
భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం



ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం పెంబి, దస్తురాబాద్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన అవగాహనా సదస్సుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని చెప్పారు. భూముల హక్కుల భద్రతతో పాటు వివాదాల వేగవంత పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటోందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల క్రమబద్ధీకరణ, భూముల మ్యాపింగ్, భూధార్ కార్డుల పంపిణీ వంటి అంశాల్లో రైతులకు మేలు కలగనుందని వివరించారు. ధరణి పోర్టల్‌లో లేని భూ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ వివాదాల విషయంలో ఉచిత న్యాయసహాయం, అప్పీల్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్లు లక్ష్మణ్, సర్వరాజ్, వ్యవసాయ శాఖాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ - 2025 గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ – 2025 గోడప్రతులను




ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ – 2025 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా, విద్యార్థులు క్రీడల్లో శిక్షణను పొందాలన్న ఉద్దేశంతో, సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరం మే నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు లో భాగంగా అనేకరకాల ఇండోర్, ఔట్ డోర్ ఆటల్లో విద్యార్థులకు శిక్షణను ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు

# సమిష్టిగా కృషి చేద్దాం

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్‌ల్ :**
జిల్లాలో భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, భూగర్భ జల శాఖ, మిషన్ భగీరథ ఇంజనీర్లు, ప్రజారోగ్య శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, నీటిపారుదల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయితీ శాఖ అధికారులతో కూడిన పర్యవేక్షక కమిటీ సమావేశంలో నీటి వినియోగం, నీటి పొదుపు, భూగర్భ నీటిమట్టం తరిగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ నీటి మట్టాన్ని పెంపొందించేందుకు పర్యవేక్షక కమిటీ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు, త్రాగునీరు పొదుపుగా వినియోగించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో వాల్టా చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చేతిపంపులు, బావులు, సాగునీటి చెరువులు, ప్రాజెక్టులు, వ్యవసాయ పంపుసెట్ల పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో నూతన గృహాల నిర్మాణాలకు అనుమతి కోరేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, నీటిపారుదల శాఖ అధికారులు ప్రభాకర్, గుణవంత్ రావు, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

#### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**
ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) కు దరఖాస్తు చేసుకున్న వారిలో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించిదన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 30 వ తేదీతో ఈ రాయితీ అవకాశం ముగుస్తుందన్నారు. కావున దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు భూ భారతి చట్టంపై

# అవగాహన సదస్సు

## - రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - తహసిల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టంపై సండ్రోన్ పల్లి వద్ద గల రైతు వేదికలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు



కానున్నారనీ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కొత్త చట్టంలోని ప్రయోజనాలను వివరించి, సందేహాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని

# రైతులు పూర్తిగా తెలుసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**
ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థను క్రోడీకరించడం జరిగిందని, తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రాజస్వ మండల అధికారి, ఆర్. డి. ఓ. ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులపై సి సి ఎల్ ఎ స్థాయి వరకు అప్పీలు చేసుకునే వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. వారసత్వ భూములు, ఉమ్మడి ఆస్తి భూమలు కొనుగోలు చేసిన భూములు పట్టా మార్పిడి సులభంగా జరిగేలా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఈ చట్టంలో అప్పీలు వ్యవస్థ, సాదా బైనమాల పరిష్కారం, పార్ట్ బి లో ఉన్న పెండింగ్ భూముల పరిష్కారానికి అవకాశం ఉందని తెలిపారు. పట్టాగా ఉన్న భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయిన వాటిని పరిష్కరించే వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టంలోని అంశాలపై రైతులు అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రతిఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి -ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్**
ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. బి సేఫ్ అనే ఆర్గనైజేషన్ ఈరోజు ఉదయం స్థానిక సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్ నందు ట్రాఫిక్ నియమాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు బయటకు వెళ్లే సమయంలో హెల్మెట్ ను తప్పకుండా ధరించే విధంగా ప్రోత్సహించాలని లేనియెడల వారిని బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా వాహనం నడిపే క్రమంలో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపకుండా ఉండాలని తెలియజేయాలన్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలను నడపకూడదని తెలియజేస్తూ అదే విధంగా వాహనాలు నడిపిన యెడల వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క వాహనానికి ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా ఉండాలని ప్రమాద సమయంలో కుటుంబం ఎవరిపైన ఆధారపడకుండా ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని సూచించారు. పట్టణంలో మరియు రోడ్లపై ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఎలాంటి ప్రాణా నష్టం ఆస్తి నష్టం



సంభవించకుండా సరైన దారిలో పయనిస్తూ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఈ ట్రాఫిక్ నియమాలను తెలియజేసేలా ఉండే ఒక వాల్ పోస్టర్ ను అధికారులందరూ కలిసి ఆవిష్కరించడం జరిగింది. తదుపరి పిల్లలచే ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని, వారి కుటుంబ సభ్యులతో పాటింపజేసేలా ముందుండి ప్రోత్సహిస్తామని విద్యార్థులచే చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్, బీసెఫ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ గన్ శామ్ ఓజా, సభ్యులు మహిపాల్ రెడ్డి, అమూల్ ఓజ, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ హిల్స్‌లో చోరీ

### - కొద్ది గంటల్లోనే ఛేదించిన పోలీసులు



**నస్పూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ పట్టణ పరిధిలోని కాకతీయ హిల్స్ లోని ఒక ఇంటిలో చోరీ జరిగినట్లు, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ సోమవారం సాయంత్రం తెలిపారు. మంగళవారం నిందితుడిని పట్టుకొని, డీసీపీ ఆఫీసులో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ప్రవేశపెట్టినారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, మాట్లాడుతూ, నస్పూర్ లోని కాకతీయ హిల్స్ లో నివాసం ఉండే భూపెల్లి లావణ్య భర్త లక్ష్మయ్య, వాళ్ళు, ఈనెల 18వ తేదీన ఇంటికి తాళం వేసి కుటుంబమంతా, గోదావరిఖనిలోని ఒక పెళ్లికి వెళ్లడం జరిగింది. మళ్ళీ 21వ తేదీన తిరిగి రాగ, ఇంటికి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూస్తే 14 తులాల బంగారం, 5వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే వాళ్ళు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలు పరిశీలించి, వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ ఆధ్వర్యంలో, మూడు బృందాలుగా, గాలింపు చర్యలు చేపట్టి, కొన్ని గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకున్నామని అన్నారు. నిందితుడు నన్నపు రాజు చంద్రకాంత్, తండ్రి సారయ్య, మంచిర్యాల గౌతమి నగర్ లో టీ పాయింట్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. , అతను జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడు. ఇతనిపై గతంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో కూడా, మూడు దొంగతనం కేసులు నమోదయ్యాయి అని అన్నారు. అతడిని నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మంగళవారం పట్టుకున్నామని అన్నారు. నిందితుడిని తనిఖీ చేయగా, నల్లపూసల గొలుసు, బంగారు చైన్ లు-2, ఒక జత మాటీలు, చంద్ర హారం, బంగారు ఆభరణాలు దొరికాయి. వాటి మొత్తం దాదాపు 7 తులాలు అవుతుందని అన్నారు. కేసును ఛేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, కమలాకర్, జితేందర్ సింగ్ ఎస్సై, పలువురు సిబ్బంది నీ అభినందించి, వారికి రివార్డు అందజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### - పోడు రైతులు ఆందోళన చెందవద్దు - గూడెం గ్రామంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో 68 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, అలాగే మండలానికి మూడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను




మంగళవారం పంపిణీ చేసిన సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత సంవత్సరం సాగు చేసుకున్న పోడు భూములను ఈ సంవత్సరం కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ లు హామీ ఇచ్చారని తెలిపారు. గూడెం గ్రామంలో కొత్తగా 33 కె.వి సబ్ స్టేషన్ మంజూరు చేయించానని, గూడెం పరిసర ప్రాంతాలు బెజ్జూర్ మండలంలోని కొన్ని గ్రామాలు విద్యుత్ సమస్య నుండి ఉపశమనం పొందుతాయని తెలిపారు. కౌటాల 133 కె.వి సబ్ స్టేషన్లో చార్జింగ్ జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో అనుసంధానం చేస్తారని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్లు ఎన్.ఆర్ఈజీఎస్ కింద చాలావరకు పూర్తయ్యాయని, ఇంకొన్ని ప్రతిపాదనలు పంపించామని ప్రజలకు తెలియజేశారు. అలాగే చింతలమానేపల్లి మండలానికి సంబంధించిన కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునావర్ షరీఫ్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎస్ఐ నరేష్, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ విజయ్, భాజపా మండల అధ్యక్షులు డోకే రామన్న, కత్తెర్ల భీమేష్, చౌదరి రంగయ్య, ఎర్రయ్య, జాడి తిరుపతి, కుంచాల విజయ్, మాజీ జడ్పీటీసి ఎల్ములే మల్లయ్య, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### రాఘవేంద్ర కరిమల కళాశాల

## ఇంటర్ ఫలితాల ప్రభంజనం

**జన్నారం, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి అమ్మవారి ఆకాష్ 470 మార్కుల గాను 460 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎనిమిదవ ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు సైతం అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నేహా తమన్న బైపిసి 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించారు. ఇదే తరహాలో రంగు స్పందన (970), నీరటి సుజన్య (970), సుహానా మహెక్ (950), అదిబ ఖాణం (949), కడార్ల ప్రమోద్ (943), ఎల్.వెన్నెల (937), పుల్ల సింధుజ (920), ఎల్.గీతాంజలి (905), రామగిరి సబిత (901) మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆది నుంచి విద్యార్థినీ విద్యార్థులకు చక్కని బోధన చేయడం వల్లనే ఈ ఫలితాలు రావడం జరిగిందని, మునుముందు రోజుల్లో సైతం ఇదే తరహాలో ఫలితాలు రావడానికి కృషి చేస్తామన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ లక్ష్మణ్, అధ్యాపక బృందం అభినందించారు.

## మెరిసిన విద్యార్థి కళాశాల విద్యార్థులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ పట్టణంలోని విద్యార్థి జూనియర్ కళాశాలలోని విద్యార్థిని



విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులు సాధించి ఇటు కళాశాల అధ్యాపకులకు తల్లి తండ్రులకు కళాశాలకు మంచి పేరును తీసుకొచ్చారు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులందరు మంచి మంచి ఉన్నత స్థానాలలో ఉన్నారను పేర్కొన్నారు మా కళాశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు రెండవ సంవత్సరంలో ఏమ్ పి సి లో కే. స్పందన(971)మార్కులు, బై పి సి లో పి. వైష్ణవి (971),ఏమ్ ఈ సి లో ఎస్. నేహా (938) మార్కులు అలాగే మొదటి సంవత్సరంలో ఏమ్ పి సి లో పి. స్వాతి (412)బై పి సి లో ఏం. సౌమ్య (408)సి ఇ సి లో కే. అభినవ్ (440) సాధించడం జరిగిందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.35 లక్షల అంచనాలతో నిర్మించిన సీసీ రోడ్లను



ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లకు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై కమిటీ సభ్యులకు అవగాహన

**పెంచికల్పేట్ ,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**
పెంచికల్పేట్ మండలం మంగళవారం మండల ప్రత్యేకాధికారి ఈ ఈ ఇరిగేషన్ డి ప్రభాకర్ అధ్యక్షతన ఎల్కపల్లి రైతు వేదికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేసారు. ఇట్టి



సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీల పాత్రను వివరించారు. ఎంపిడిఓ పి అల్బర్టు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలని సూచించారు. అంతేకాకుండా, ఇళ్ల నిర్మాణ సామగ్రి కొనుగోలు విషయంలో అందరూ సమిష్టిగా ఉండి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ ఖదీర్, ఏ పి ఎం. ఐ కె పి కోనయ్య, ఏ ఓ మనీష, పంచాయతీ కార్యదర్శులు మరియు అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్లో జరిగే బీఆర్ఎస్ సభ పోస్టర్ల విడుదల

**జన్నారం, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
వరంగల్ జిల్లా ఎలుకతుర్తి లో ఈనెల 27న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు భరత్ కుమార్, ఫజల్ ఖాన్, మున్వర్ అలీ, జక్కు భూమేష్ లు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ఈ పోస్టర్లను విడుదల చేయడం జరిగిందని ఈ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించడం జరుగుతుందని అన్నారు. పోస్టర్ల విడుదల కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాడి గంగాధర్, చెట్ పెల్లి సత్యం, వోల్లాల నరస గౌడ్, ఆడెపు లక్ష్మీనారాయణ, జునుగురు మల్లయ్య, మహేష్ యాదవ్, రాజేష్ యాదవ్, రాగుల శంకర్ తదితరులున్నారు.



## తలమడుగు కాలేజ్ టాపర్ వైశాలి

**తలమడుగు,సూర్య మేజర్ న్యూస్:**



మంగళవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు 90% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అందులో కాలేజ్ టాపర్ గుమ్మడి వైశాలి 895 సాధించి మొదటి ప్రాంలో నిలిచారు. ఎండి షీఫా అంజుమ్ 875, ఆనంద్ 865 మరియు ఫస్ట్ ఇయర్ లో సృజన్ 410 వైశాలి 365 లక్ష్మి 387 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. కాలేజ్ టాపర్లుగా నిలిచిన వీళ్లకు కుటుంబ సభ్యులు లెక్చరర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు కూడా మీరు కోరుకున్న విద్యని చదువుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఇంతటి మార్కులు రావడానికి మా తల్లిదండ్రులు మా లెక్చరర్స్ సహకారం ఎంతగానో ఉందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తెలిపారు.

## బేలాలోనే డిగ్రీ పరీక్ష కేంద్రం కొనసాగించాలి

**బేల, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోనే డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని యథావిధంగా కొనసాగించాలని ఏబీవీపీ నాయకులు డిగ్రీ కళాశాల విద్యార్థులు కోరారు. మంగళవారం బేల కు వచ్చిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు వినతి పత్రం అందజేశారు. కాకతీయ యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి బేల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ పరీక్ష కేంద్రం యథావిధంగా కొనసాగేలా చూస్తామని ఎంపీ,ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హరీష్, శ్రీకాంత్, పవన్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిచక టీచర్ అరెస్ట్

## -మహిళలు,యువతులు,విద్యార్థినిలు అత్యవసర సమయాలలో ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్‌లోని మావల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ మావల పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్న టీచర్ పై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మావల మండలములోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పిఈటిగా విధులు నిర్వర్తిస్తున్న గుండి మహేష్ పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్న విషయాన్ని తెలుసుకొని, షీ టీం ఆదిలాబాద్ ఫిర్యాదు చేయగా మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇతన్ని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. యోగ టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల టీచర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని, విద్యాబుద్ధులను ఆటలను నేర్పవలసిన టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించడం శారీరకంగా వేధించడం సభ్య సమాజానికి చెడ్డ పేరును తీసుకొస్తుందని జిల్లా ఎస్పీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా షీ టీం బృందాలను మరింత విస్తృతంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులు కలిగిన జిల్లాలోని మహిళలు యువతులు, విద్యార్థినిలు ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలని సూచించారు. ఆదిలాబాద్ షీ టీమ్ బృందం విద్యార్థులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనాలను కల్పిస్తుందని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా షీ టీం బృందాలను సంప్రదించాలంటే 8712659953 నంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.



అలాగే మద్యం సేవించి విధులకు రావడం, ఇలాంటి ప్రవర్తన తో ప్రభుత్వం విధులు నిర్వహించే వారిపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఇతనిపై సంబంధిత శాఖకు శాఖపరమైన చర్యల నిమిత్తం సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థినిలు తల్లిదండ్రులకు ఎలాంటి సమస్యలనైనా లైంగిక వేధింపుల పట్ల తెలిపినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

## సాంప్రదాయ పద్ధతి ప్రకారమే మున్నూరు కాపు సంఘం ఎన్నికలు జరిగాయి.: గజ్జి రామయ్య

**కాగజ్ నగర్ , సూర్య మేజర్ న్యూస్**
సిర్పూర్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం నుండి ఇటీవల ఒక సమావేశంలో ఎన్నికలు నిర్వహించాలనే తీర్మానం వెలువడినట్లు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ నేపథ్యంలో మేము మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు గజ్జిరామయ్య , పుప్పాల సత్యనారాయణ , పెద్ద పెల్లి కిషన్ రావు , తాటి రామచందర్ -మేమందరము కలిసి కొన్ని ముఖ్యమైన విషయాలు స్పష్టంగా తెలియజేయడం అవసరంగా భావిస్తున్నాము.మా సంఘం కాచిగూడ మహాసభకు అనుబంధంగా పనిచేస్తోంది. ఈ సంఘం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించలేదు. ప్రతిసారీ అన్ని మండలాల నాయకుల సమ్మతితో ఏకగ్రీవంగా నాయకులను ఎంపిక చేసుకుంటూ వస్తున్నాము. గతంలో కూడా కలికోట రమణయ్యని, గజ్జల లక్ష్మణ్‌ని, పోతుల రాజు లక్ష్మణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇప్పుడు కూడా అదే విధంగా అన్ని మండలాల మద్దతుతో, సమక్షంలో సుంకరి తిరుపతిని ఏకగ్రీవంగా నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నాము.కాబట్టి, ఎన్నికల నిర్వహణ అనే అంశం పూర్తిగా అసత్యం. మునుపు జరిగిన విధంగానే ఈసారి కూడా ఏకగ్రీవ పద్ధతినే కొనసాగిస్తున్నాము. మేము మరోసారి స్పష్టం చేస్తూ చెబుతున్నాము.ఎప్పుడూ ఎన్నికలు జరగలేదు, జరగవు కూడా. మమ్మల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలను సభ్యులు తప్పక గుర్తించి, సంఘంలో ఏకత్వాన్ని నిలుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**కాసిపేట, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపిసి గ్రూప్ లో గాజుల నవిత 978 మార్కులతో కళాశాల టాపర్ గా నిలవగా, షేక్ షాహీన్ 942 మార్కులు, జక్కుల అక్షిత 904 మార్కులు, ఎంపిసి గ్రూప్ లో కొలిపాక రమ్య 917 మార్కులు, ఎస్.స్ఫూర్తి 897, సిఈసి గ్రూప్ లో ఎస్.సాయిచంద్ర 791 మార్కులతో గ్రూప్ టాపర్లు గా నిలిచారు.మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి గ్రూప్ లో కళాశాల విద్యార్థిని కొమ్మల స్వతంత్ర్య 470 కి గాను 467 మార్కులతో రాష్ట్ర స్థాయి 3 వ ర్యాంకు సాధించింది. సిఈసిలో ఎల్ సౌమ్య 434 మార్కులు సాధించిన సత్తాచాటారు. మొత్తంగా ద్వితీయ సంవత్సరంలో 95 మందికి 89 మంది (93.7%) ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 99 మందికి 72మంది (73.73%) మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా జిల్లా టాపర్లుగా నిలిచిన గాజుల నవిత,స్వతంత్ర్య,షాహీన్, అక్షిత, సౌమ్య, సాయి చంద్ర లను ప్రిన్సిపాల్, సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్,సిబ్బంది,తల్లిదండ్రులు అభినందించారు.



## లక్ష్మణ చందా మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**
మండలంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన లక్ష్మణచందా మండలమాజీ వైస్ ఎంపీపీ కొంద్ర నరేష్ రెడ్డిని పరామర్శించడం



జరిగింది.రెండు రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో తలకు గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు అతడిని మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించడం జరిగింది.యాక్సిడెంట్‌కు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, పోతరెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోము భీమారెడ్డి, రత్నాపూర్ కాండ్లీ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, సిరాజుద్దీన్, రవి, గోవర్ధన్, యువ నాయకుడు కిరణ్ ఠాగూర్, క్రాంతి కుమార్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీ ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**
ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీనీ ఎన్నుకున్నట్లు ఆ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిలుమాల్ల గట్టయ్య తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆరంథ స్వామి, ప్రధాన కార్యదర్శి ఈదునూరి సారంగారావు, కోశాధికారి బండ అమర్నాథ్ రెడ్డి, ముఖ్య సలహాదారుడు కలువల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అరెల్లి గోపికృష్ణ, కార్యనిర్వాహణ అధ్యక్షుడు గంగారపు గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షులు మారపల్లి వేణుగోపాల్ రెడ్డి, కొండ శ్రీనివాస్, నాంపల్లి గట్టయ్య, కార్యనిర్వహక కార్యదర్శి పొనగంటి దుర్గా రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శులు నెల్లూరి శ్రీనాథ్, పురుషోత్తం గంగులు యాదవ్ లను ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా దాసరి స్వామి, కొమ్మ సదానందం, దుర్గం వెంకటస్వామి, మాషపత్రి ప్రవీణ్, మోరే రవీందర్ లు ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు సలహాదారుడు కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వర్కింగ్ జర్నలిస్టు ఐక్యతతో ఉండాలని, ఎన్నికైన సభ్యులకు ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ, పలు యూనియన్ సంఘాల నాయకులు సహకరించాలని కోరారు.



## భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని రైతులు పూర్తిగా తెలుసుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్ :**
భూ సమస్యల పరిష్కారం, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతి రైతు పూర్తిగా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం



జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై రైతులకు ఏర్పాటు చేసన అవగాహన కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాధ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతి రైతు పూర్తిగా తెలుసుకోవాలని, తద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలోని పరిష్కారమయ్యే విధంగా భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టంలో ముఖ్యంగా అప్పీలు వ్యవస్థను క్రోడీకరించడం జరిగిందని, తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రాజస్వ మండల అధికారి, ఆర్. డి. ఓ. ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులపై సి సి ఎల్ ఎ స్థాయి వరకు అప్పీలు చేసుకునే వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. వారసత్వ భూములు, ఉమ్మడి ఆస్తి భూమలు కొనుగోలు చేసిన భూములు పట్టా మార్పిడి సులభంగా జరిగేలా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఈ చట్టంలో అప్పీలు వ్యవస్థ, సాదా బైనమాల పరిష్కారం, పార్ట్ బి లో ఉన్న పెండింగ్ భూముల పరిష్కారానికి అవకాశం ఉందని తెలిపారు. పట్టాగా ఉన్న భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయిన వాటిని పరిష్కరించే వీలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టంలోని అంశాలపై రైతులు అవగాహన చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపిల్లలకు పోషణ పక్షం సంబరాలు నిర్వహణ కార్యక్రమం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ లోని కాళీ నగర్ అంగన్వాడి సెంటర్ లో ఐపిడిఎస్



రమాదేవి సూపర్వైజర్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్షం సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ పోషణ అభినయ్ కార్యక్రమంలో భాగంగా బిడ్డ పుట్టిన ఒకటవ రోజు నుండి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భిణీలకు, బాలింతలకు వివరించడం జరిగింది. పిల్లలకు 10 సంవత్సరాల వరకు వేసుకోవాల్సిన టీకాల గురించి చెప్పడం జరిగింది. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంతోషిని రాణి రాజేశ్వరి ఆశా వర్కర్ సునీత గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# గట్టిగా అనుకుంది..

## - ఆశయసాధనకై శ్రమించింది -స్టేట్ మొదటి ర్యాంక్‌తో అదరగొట్టింది








నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. మొదటి గురువులు అమ్మ నాన్నలే ఈ ప్రశంసలు వారికే చెందుతాయి, కానీ పట్టుదలతో పదునైన కత్తి తోడైనట్టు అధ్యాపకుల అత్యుత్తమ భోదనలు మార్గదర్శకాలు తోడై విజయానికి దారితీసాయి. మధ్యతరగతి కుటుంబం పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువులో రాణించాలని తెలుసుకున్న తల్లిదండ్రులు కళాశాలలో అధ్యాపకులు తమ పిల్లల భవిష్యత్తు కోసం బాటలు వేసే మార్గనిర్దేశకులుగా నిలుస్తున్నారని తెలిసినప్పటికీ.. చదువు అంటే ఒత్తిడి తప్పకుండా ఉంటుందని తల్లిదండ్రులు బిజ్జారపు సృజన– శేషగిరిరాజు లు గ్రహించారు. కానీ అటు కాలేజీ యాజమాన్యం కూడా విద్యార్థులకు ఒత్తిడి లేని ప్రశాంతమైన వాతావరణంలో చదువులు చెబుతున్నారని తెలుసుకొని తోటి విద్యార్థుల మధ్య పోటీ ఉంటుందని వారికి తెలుసు. అందుకే అలాంటి ఒత్తిడితో మానసిక ప్రశాంతత లేని వాతావరణంలో చదువులు కొనసాగితే ఫలితాలు అనుకున్న రీతిలో రావని గ్రహించారు. పెద్ద కూతురు బిజ్జారపు శ్రీహర్ష పదవ తరగతిలో మంచి మార్కులతో రాణించిన నేపథ్యంలో తల్లిదండ్రులు మరిన్ని మెలకువలు నేర్పుతూ.. చక్కటి ప్రశాంతమైన వాతావరణాన్ని తమకున్న ఇద్దరు ఆడపిల్లలకి కల్పించాలని తాపత్రయపడేవారు. అలా పిల్లలకి బయట పోటీ ప్రపంచపు పాఠాలు నేర్పడంతో పాటు స్నేహితులలాగా ఉంటూ పిల్లలకి చదువు ప్రాముఖ్యతను ప్రతిక్షణం తెలియజేసేవారు. సోమవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 440 మార్కులకు గాను 438 మార్కులతో పెద్ద కూతురు శ్రీహర్ష మొదటి స్థానంలో నిలిచి తను చదువుతున్న ఎస్సార్ కళాశాలకి వన్నె తేవడంతోపాటు రాష్ట్రస్థాయిలోనూ 438 మార్కులతో నిర్మల్ జిల్లా తో పాటు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినిగా శ్రీహర్ష నిలిచింది. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీహర్ష రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిందని తెలుసుకున్న కాలేజీ యాజమాన్యం శ్రీ హర్షతో పాటు విద్యార్థిని తల్లిదండ్రులకి అభినందనలు తెలియజేశారు. పోటీ ప్రపంచపు చదువుల లోకంలో స్ఫూర్తి ఎవరు అని మీడియా అడిగిన ప్రశ్నకి శ్రీ హర్ష సమాధానం ఇస్తూ చదువు నేర్పిన అధ్యాపకులు తన భవిష్యత్ మార్గదర్శకులుగా నిలిచారని దానికి తోడు తల్లిదండ్రుల ప్రోత్సాహం వారి ఆశీస్సులే నన్ను విజేతగా నిలిచేందుకు దోహద పడిందని చెప్పుకొచ్చింది. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన శ్రీహర్షకి కాలేజీ యాజమాన్యంతో పాటు అధికారులు బంధువులు కాలనీవాసుల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు కురుస్తున్నాయి.

## కార్మెల్ పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుక

మందమర్రి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ సెర్మని) కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 88 మంది విద్యార్థులు పాల్గొని స్పీచ్, సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జేవీఆర్ రెక్స్ ఎస్ జే మాట్లాడుతూ క్రమశిక్షణకు, చదువుకు మారు పేరు కార్మెల్ పాఠశాల అని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల కృషితో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. కార్మెల్ పాఠశాల గత 62 సంవత్సరాలుగా విద్య రంగంలో రాణిస్తూ, ఇందులో విద్యను అభ్యసించిన ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని తెలిపారు. విద్యార్థులు చక్కని నడవడిక క్రమశిక్షణతో మంచి విద్యార్థులుగా ఎదిగి సమాజానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

## ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

మందమర్రి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ 6వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉద్భవించి నేటితో 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యాయులు సుద్దాల ప్రభుదేవా లు మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత చెడు మార్గంలో వెళుతున్న తరుణంలో ఆ మార్గాన్ని ఎంచుకోకుండా ప్రజలకు సేవ చేయాలని ఒక కొత్త మార్గం ఎంచుకోవాలని వారు కోరారు. గత5 సంవత్సరాలుగా మాకు సహకరించి మా కోసం ముందుండి నడిపిన ప్రతి ఒక్క మా మిత్రులకు, అన్నలకు, తమ్ముళ్లకు, కుటుంబ సభ్యులకు పట్టణ ప్రజలందరికీ మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరపున పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మీరు ప్రోత్సాహం అందిస్తే మరిన్ని మంచి మంచి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మీ ముందుకు తీసుకు వస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్, దాడి రాజు, అబిద్, కిరణ్, చరణ్, చింటూ, అజయ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



భైంసా టౌన్,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్ భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.ఎం.పి. హెచ్. డబ్ల్యూ సెకండ్ ఇయర్ ఫలితాలలో జె.కిరణ్ (928/1000)మార్కులతో ప్రథమ స్థానం ,ఎస్.ప్రతిజ్ఞ (924/100) మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎం.పి. హెచ్.డబ్ల్యూ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో జె.రోషిణి(477/500) మార్కులతో ప్రథమ స్థానం,ఎస్.పూజిత(451/500),టి.అక్షయ(451/500)మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎం.ఎల్.టి సెకండ్ ఇయర్ ఫలితాలలో సయ్యద్ సయాన్(834/1000)మార్కులతో ప్రథమ స్థానం,కె.అరుణ్ కుమార్(800/1000) మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎం.ఎల్.టి ఫస్ట్ సెకండ్ ఇయర్ ఫలితాలలో జె.సాహెబ్ రావు(432/500)మార్కులతో ప్రథమ స్థానం,జె.రితేష్(427/500) మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎ.సి.పి సెకండ్ ఇయర్ ఫలితాలు పి.గణేష్(727/500) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు.ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముప్పం రామకృష్ణ గౌడ్, శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముప్పం ప్రసన్న రాణి,కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్, అధ్యాపకులు అభినందించారు.

## నూతన ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

సోన్,ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్ సోన్ ఉన్నత పాఠశాల నుండి సిద్దులకుంట ఉన్నత పాఠశాలకు వర్క్ అడ్జస్ట్ పైన వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు సురేఖను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు,టి.నరెందర్,బి. నరేందర్,భూమా రెడ్డి, ముర్తూజాఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

నిర్మల్ ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అల్ఫోర్స్ నిర్మల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభను కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో జె.నవ్య శ్రీ 1000 కి గాను 993 మార్కులు , శ్రీ భావన 991 మార్కుల తో రాష్ట్రస్థాయి టాపర్లు గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో కవాల్ ప్రీత్ కౌర్ 1000 కి గాను 995 మార్కులు, సుమయ్య ఖానం 994, దీప్తి షైనీ 991 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలు విభాగంలో 470 కి గాను ప్రసూన శ్రీ 468, కీర్తి శ్రీ 468,కృష్ణవేణి 468, సాయి ఐశ్వర్య 467 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్లు గా నిలిచింది.ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను సమ ఫిర్దోస్ 438, నబీల తహరీన్ 438, జోహ మహవిష్ 438 , పల్లికొండ బిందు 437 ,మహవిష్ నీర 437 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్ లు గా నిలిచారు.రాష్ట్రస్థాయి మరియు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు. చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అలవరచుకోవాలని కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.

### మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులకు

## యోగా పై అవగాహన

మందమర్రి, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. మందమర్రి పట్టణంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నైపుణ్యమైన యోగ శిక్షణ ఇస్తున్న యోగా గురువు డ్రీమ్ యోగ సొసైటీ వ్యవస్థాపకులు ముల్కల్ల శంకర్, రాష్ట్ర యోగా ఛాంపియన్ ఎమ్మెస్సీ యోగ పట్టభద్రులు కొంపెల్లి రమేష్ లు మాంటిస్సోరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యోగా పై అవగాహన కల్పించారు. మంగళవారం పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ ప్రోత్సాహంతో విద్యార్థిని విద్యార్థులకు యోగా పై అవగాహనతో పాటు సూర్య నమస్కారాల విశిష్టతపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థులు యోగా అభ్యాసం చేయటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. యోగ విద్యార్థుల శారీరక, మానసిక, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, యోగ విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి పనితీరును మెరుగుపరుస్తుందని, ప్రతీ ఒక్కరూ జీవితంలో యోగ, మెడిటేషన్ తో ఎన్నో అద్భుతాలు సృష్టించ వచ్చునని తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఉచితంగా నిర్వహించే యోగ శిక్షణ శిబిరాన్ని ఈ వేసవి సెలవుల్లో అందరూ సద్వినియోగ పరచుకొని, యోగ శిక్షణ తీసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరాణిక,ఆహార్య బ్రహ్మానంది అవార్డుల గ్రహీతకు ఎమ్మెల్యే ఘన సన్మానం

భైంసా టౌన్,ఏప్రిల్ 22,సూర్య మేజర్ న్యూస్ ప్రముఖ రంగస్థల,సినీ నటుడు,మేకప్ ఆర్టిస్ట్,పలు విశిష్ట అవార్డుల గ్రహీత,కళాకారుడు బాపనపల్లి వెంకటస్వామిని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తన కార్యాలయంలో "రావణబ్రహ్మ"ఏకపాత్రాభినయ ప్రదర్శన అనంతరం ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంతటి గొప్ప కళాకారులు మా నియోజకవర్గం విచ్చేసి పౌరాణిక ప్రదర్శనలు ఇవ్వడం,మన సంస్కృతి సాంప్రదాయాలను,నైతిక విలువలను పెంపొందించడం, హర్షించదగ్గ, అభినందించదగ్గ విషయమని తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ సేవకుడు,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, బాసర మండల మాజీ జెడ్పిటిసి సావుండ్ల రమేష్ పలువురు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పొందిన అరకుల సంపత్ కు ఘనంగా సన్మానం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన అరకుల సంపత్ కి హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమిక్ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి హానర్ డాక్టరేట్ అందుకున్నాడు. రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ ద్వారా అరకుల సంపత్ ను మంగళవారం ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజేష్ ,ఆడెపు లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, మంద వేణుగోపాల్, సుదర్శన్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొని ప్రసంగించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ అరకుల సంపత్ చేస్తున్నటువంటి సేవకులను గుర్తించి డాక్టరేట్ అవార్డు రావడం సంతోషకరమని తెలిపారు.